News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :6 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## చంద్రబాబు కియా తెచ్చారు... లోకేశ్ టెస్లా తెస్తారు



- త్వరలో భారత్ లోకి టెస్లా ఎంట్రీ
- ఉద్యోగులను నియమించుకుంటున్న ఈవీ కంపెనీ
- కియా మనది... టెస్లా కూడా మనదే అంటూ వాసంశెట్టి సుభాష్ ట్వీట్

వివరాలు 2లో..

## రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది



- ఏపీలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్న షర్మిల
- నష్టాల ఘాటుకు మిర్చి రైతు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని ఆవేదన
- కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లతో కారం కొడుతోందని ఆగ్రహం

వివరాలు 2లో..



# యాదాద్రి వాసునకు స్వర్ణగోపుర శోభ

### వైభవంగా దివ్యవిమాన స్వర్ణగోపుర 'మహాకుంభాభిషేకం'

## ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

- సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి దంపతులు
- వేదాశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు
- రాష్ట్రంలోనే ఎత్తయిన ప్రథమ స్వర్ణతాపడ గోపురం ఇదే
- మార్చి ఫస్టు నుంచి బ్రహ్మోత్సవాలు



వివరాలు 2లో..

# అంతుచిక్కని ఆచూకీ

- కానరాని ఎనిమిది మంది జాడ
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి రక్షణ బృందాలు
- కి.మీ. ఇవతలే ఆగిపోయిన వైనం
- అత్యంత సంక్లిష్టంగా లోపలి పరిస్థితులు
- 4 మీటర్ల మేర బురద, మట్టి, నీళ్లు
- హైకెపాసిటీ మోటార్లతో తొలగింపు చర్యలు
- కుంగిపోయి.. అడ్డుగా పడిన టీబీఎం పరికరాలు
- రంగంలో సైన్యం, నౌకాదళం సహా పలు బృందాలు
- ఘటన స్థలం వద్ద మంత్రి ఉత్తమ్ పర్యవేక్షణ
- సొరంగంలో ఆరు గంటలున్న మంత్రి జూపల్లి



'మనోజ్.. శ్రీనివాస్.. సందీప్.. ఎక్కడున్నారు. మనోజ్.. వినిపిస్తోందా.. అంటూ పదేపదే బిగ్గరగా అరుస్తూ.. రక్షక దళాల అన్వేషణ. కానీ, లోపలి నుంచి ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు సొరంగంలో సుమారు కిలోమీటరు మేర నీటి ప్రవాహం, నాలుగు మీటర్ల ఎత్తున.. అర కిలోమీటరు దూరం పేరుకుపోయిన బురద.. కన్ను పొడుచుకున్నా కనిపించనంత చీకటి.. ప్రమాదస్థలానికి సమీపాన మార్గానికి అడ్డుగా చెల్లాచెదురుగా పడిపోయిన ఇనుపరాడ్లు, ఇతర పరికరాలు.. లోపలికి, బయటికి సమాచార వినిమయం చేసే వ్యవస్థలూ ధ్వంసం.. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో నెలకొన్న అత్యంత సంక్లిష్ట పరిస్థితులివి.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం

- రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందన్న కేటీఆర్
- సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినట్లుందని వ్యాఖ్యలు
- కేంద్రానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మౌనంగానే ఉంటోందని ఆగ్రహం



:కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై

వివరాలు 2లో..

## టన్నెల్ లోపల కార్మికుల పరిస్థితి ఆశాజనకంగా లేదు



ఎస్ఎల్బీసీ టన్నెల్ లోపల చిక్కుకుపోయిన కార్మికుల పరిస్థితి ఆశాజనకంగా లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. టన్నెల్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. లోపల ఎలాంటి శబ్ధం లేదని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరుగుతోన్న సహాయక చర్యలను మంత్రి జూపల్లి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. రెస్క్యూ బృందాలతో కలిసి ఆయన ప్రమాదానికి గురైన టన్నెల్ లోపలికి స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. దాదాపు 5 గంటల తర్వాత టన్నెల్ నుంచి మంత్రి జూపల్లి

వివరాలు 2లో..

## బానిస మనస్తత్వాలు...

### కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

- మహా కుంభమేళాపై విపక్షాల విమర్శలు
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీ
- కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి



వివరాలు 2లో..

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

### 10 గంటలకు గవర్నర్ ప్రసంగం

: శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇవే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు. వీటి ఏర్పాట్లు, భద్రతా చర్యలపై ఆదివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉన్నతాధికారులతో




వివరాలు 2లో..

## యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్: రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, రైతులు ఆందోళనకు గురికావద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. యూరియా నిల్వలు, అవసరాలపై ఆదివారం వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. కృత్రిమంగా ఎవరైనా కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు 8.54 లక్షల టన్నుల మేరకు యూరియా రావాల్సి ఉంది. ఇప్పటివరకు 6.81 లక్షల టన్నుల మేరకే సరఫరా అయింది. రాష్ట్రానికి అవసరమైన

వివరాలు 2లో..

## ఒకే రోజు మూడు జిల్లాల్లో సీఎం రేవంత్ టూర్.. షెడ్యూల్ రిలీజ్

ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండ టంతో ప్రచారంలో స్పీడ్ పెంచింది కాంగ్రెస్ . కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్ స్థానాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలోనే



వివరాలు 2లో..

### సాధారణ ఎమ్మెల్యేగా జగన్ గేట్-4 నుంచి

# నడుచుకుంటూ వెళతారా?



- నేడు నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ప్రతిపక్ష నేత హోదా లేని జగన్
- ప్రొటోకాల్ ప్రకారం గేట్ 4 నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి

వివరాలు 2లో..

# యాదాద్రి వాసునకు స్వర్ణగోపుర శోభ

యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణవిమాన గోపురం ఆవిష్కరణ క్రతువు ఆదివారం వైభవోపేతంగా జరిగింది. ఉదయం 11.54 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించి స్వామివారికి అంకితం చేశారు. ఈ కార్యక్రమం కోసం ఆయన తన సతీమణి గీతతో కలిసి.. ఉదయం 10.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరి 11 గంటలకు యాదగిరిగుట్ట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి అతిథిగృహానికి వెళ్లి.. సంప్రదాయ దుస్తులు ధరించిన సీఎం దంపతులు గుట్టపై ఉన్న యాగశాలకు చేరుకుని సుదర్శన లక్ష్మీనారసింహ యాగంలో పాల్గొన్నారు. అనంతరం నేరుగా స్వర్ణ గోపురం పై అంతస్తు వరకు వెళ్లి మహాకుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పూజలు పూర్తయ్యాక.. గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో జరిగిన స్నేహితుడి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. 50.5 అడుగుల ఎత్తు, 10,759 చదరపు అడుగుల వైశాల్యం, 68 కిలోల బంగారం, దాదాపు రూ.5 కోట్ల ఖర్చుతో తీర్చిదిద్దిన ఈ గోపురం దేశంలోనే ఎత్తయిన బంగారు విమాన గోపురంగా రికార్డుకెక్కిందని ఆలయ ఈవో భాస్కర్‌రావు ప్రకటించారు. వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బాలునాయక్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ బండారు శోభారాణి పాల్గొన్నారు.

# అంతుచిక్కని ఆచూకీ

సొరంగంలో చిక్కుకున్న ఎనిమిదిమందిని రక్షించేందుకు చేపట్టిన ప్రయత్నాలు రెండోరోజూ ఫలించలేదు. ఆర్మీ, జాతీయ విపత్తు రక్షణ దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) తదితర బృందాలు విశ్వప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. టీబీఎం యంత్రం సమీపం వరకు వెళ్లి బాధితుల పేర్లు పెట్టి పిలిచినా లాభం లేకపోయింది. మొత్తం బురదమయంగా ఉండటం, టీబీఎం యంత్రం పై భాగం కుంగిపోవడం, దాంతో పాటు ఇతర పరికరాలు అడ్డంగా పడి ఉండటంతో ముందుకెళ్లలేని పరిస్థితి తలెత్తినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగంలో శనివారం పై కప్పు కూలడంతో లోపల 8 మంది చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. వారిని రక్షించేందుకు భారత సైన్యం, నౌకాదళం సహా వివిధ రక్షక బృందాలు ముమ్మరంగా సహాయచర్యల్లో నిమగ్నమయ్యాయి.

**టన్నెల్ గోడల నుంచి ఉబికివస్తున్న నీరు**

ఆదివారం వేకువ జామునుంచే సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర సిబ్బంది టార్చిలైట్ల వెలుతురులో బృందాలుగా లోనికి వెళ్తూ రక్షణ చర్యలు ప్రారంభించారు. డ్రోన్లు, స్కానర్లను ఉపయోగించి సొరంగం లోపల పరిస్థితిని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సహాయ చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఆదివారం పలుమార్లు మాట్లాడారు. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండోరోజు నిర్విరామంగా కొనసాగిన సహాయ చర్యలను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు అక్కడే ఉండి పర్యవేక్షించారు.

**గంట గంటకూ పెరుగుతున్న ఉత్కంఠ**

శ్రీశైలం జలాశయం వైపు నుంచి 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో చోటుచేసుకున్న ప్రమాదం నుంచి బాధితులను కాపాడటం అత్యంత క్లిష్టంగా మారింది. సంఘటన చోటుచేసుకుని ఆదివారం రాత్రికి 40 గంటలకుపైగా గడిచిపోయాయి. అయినప్పటికీ ఎటువంటి సానుకూల పరిణామాలు కనిపించలేదు. సొరంగం చివరి భాగంలో పనిచేస్తుండగా పైకప్పు కూలిన సమయంలో సన్నీసింగ్, గురుప్రీత్ సింగ్, సంతోష్ సాహు, అనూజ్ సాహు, జక్తాజస్, సందీప్ సాహు, మనోజ్‌కుమార్, శ్రీనివాస్‌ల ఆచూకీ కనిపించకుండా పోయింది. వీరిలో ఎవరైనా, ఏదైనా ఆసరాగా చేసుకుని సాయం కోసం ఎదురుచూస్తూ ఉండవచ్చన్న ఆశలు వ్యక్తమయ్యాయి. ఈ కోణంలో డ్రోన్‌తోపాటు, స్కానర్లు, నైట్ విజన్ కెమెరాలతో కూడా దళాలు ప్రయత్నించాయి. టన్నెల్ బోరింగ్ యంత్రం (టీబీఎం) వద్దకు దాదాపు చేరుకున్న కొందరు రక్షణ సభ్యులు బురదలోకి దిగే ప్రయత్నాలు కూడా చేశారు. కానీ కటిక చీకటితోపాటు బురదలో కూరుకుపోయే పరిస్థితి ఉండటంతో వెనక్కు వచ్చేశారు. దూరం నుంచి బిగ్గరగా కేకలు వేస్తూ.. బాధితుల నుంచి స్పందన వస్తుందేమోనని చాలా సేపు ప్రయత్నాలు చేశారు. అటువైపు నుంచి స్పందన లేకపోవడంతో వారి పరిస్థితి ఎలా ఉందన్నది తెలియరాలేదు. టీబీఎం పనిచేసే సమయంలో వచ్చే మట్టి, రాళ్లను భూ ఉపరితలంపైకి తరలించే కన్వేయర్ బెల్ట్.. ఇప్పుడు సహాయ చర్యల సందర్భంగా ఎంతో ఉపయోగకరంగా మారింది. లోకోరైలు సాయంతో సొరంగంలోకి రాకపోకలు సాగిస్తున్నారు.

**ఒక్కొక్కటిగా ప్రతిబంధకాలు తొలగిస్తూ...**

సంఘటన చోటుచేసుకున్న ప్రాంతం నుంచి మూడు కిలోమీటర్ల వెనక్కు బురద, నీళ్లు ఎగదన్నాయని ప్రత్యక్ష సాక్షులు ఇప్పటికే వెల్లడించారు. ఆ నీటిని భారీ మోటార్లు పెట్టి ఎత్తిపోస్తూ శ్రీశైలం జలాశయంలోకి తరలిస్తున్నారు. ఐదు అత్యధిక అశ్వ సామర్థ్యం(హైకెపాసిటీ) ఉన్న పంపులను వినియోగిస్తున్నారు. 13.5 కిలోమీటరు వద్ద ఒక పంపును మధ్యాహ్నం అందుబాటులోకి తీసుకొచ్చారు. లోపల విద్యుత్ సరఫరా లేని చోట కూలిపోయిన ఇనుప రెయిలింగ్, రాడ్లను తొలగించేందుకు కట్టర్లు కావాల్సి వచ్చింది. నాగర్‌కర్నూల్ సమీపాన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల్లో పనులు చేస్తున్న మేఘా సంస్థకు చెందిన భారీ జనరేటర్‌ను తెప్పించి.. శక్తిమంతమైన కాంతి వెదజల్లే లైట్లను సొరంగంలోకి తీసుకెళ్లారు. సాయంత్రం తరువాత లోపల ఉన్న ఇనుప కడ్డీలను కట్ చేయడం ప్రారంభించారు. వీటన్నింటినీ తొలగిస్తేనే ప్రమాదస్థలం వరకు రక్షణ బృందాలు వెళ్లడానికి వీలవుతుందని ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

**సిగ్నల్స్ లేక రక్షణ చర్యలకు ఆటంకం**

దట్టమైన నల్లమల అడవి కావడంతో మొబైల్‌తోపాటు ఏ సిగ్నల్స్ అందుబాటులో లేవు. దీంతో రక్షణదళాలు హై ఫ్రీక్వెన్సీ పరికరాలతో ప్రత్యేకంగా యాంటెనాలు ఏర్పాటు చేసుకున్నాయి. అయినా, సొరంగం మధ్య భాగం వరకే సంకేతాలు పరిమితం అవుతుండటంతో రక్షణ చర్యల పురోగతిలో అవాంతరాలు ఎదురయ్యాయి. దీంతో ప్రత్యేకంగా సమాచార వ్యవస్థ కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసింది. సొరంగంలో విద్యుత్, సమాచార వ్యవస్థల వైర్లు, పరికరాలు దెబ్బతిన్నాయి.

**సహాయ చర్యల్లో నిమగ్నమైన ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర బృందాలు**

**మంత్రుల సమీక్షలు**

సొరంగంలోకి ఎలా వెళ్లాలనే వ్యూహాన్ని రచించేందుకు మంత్రులు ఉత్తమ్, జూపల్లి కృష్ణారావులు సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ దళాల అధిపతులు, నిర్మాణ సంస్థలైన జయప్రకాశ్, రాబిన్‌సన్ ప్రతినిధులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. భూ ఉపరితలంపై నుంచి రంధ్రాలు చేసి లోపలికి వెళ్లడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. సొరంగం లోపలకు చేరుకోవడం.. అక్కడి నుంచి మట్టి, బురదను వెనక్కు వేగంగా తరలించడంపై సమాలోచనలు చేశారు. సొరంగం ప్రాంతానికి సంబంధించిన మ్యాప్‌లను తెప్పించి పరిశీలించారు. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ అర్వింద్‌కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా పరిస్థితులను సమీక్షించారు.

**మూడు నేవీ హెలికాప్టర్ల రాక**

మంత్రి ఉత్తమ్ సంప్రదింపులతో కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం నుంచి మూడు హెలికాప్టర్ల ద్వారా నౌకాదళం సభ్యులను ఎస్‌ఎల్‌బీసీ ప్రాంతానికి పంపించింది. తొలుత సంఘటన ప్రాంతాన్ని హెలికాప్టర్ల నుంచే ఆ దళం పరిశీలించింది. సోమవారం వారు కూడా రంగంలోకి దిగుతారని సమాచారం. భూగర్భ గనుల్లో రక్షణ చర్యలపై అవగాహన ఉన్న సింగరేణి విపత్తు నిర్వహణ బృందం కూడా పలు పరికరాలతో చేరుకుంది. మొత్తంగా సహాయ కార్యక్రమాల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ నుంచి 130 మంది, ఎస్‌డీఆర్‌ఎఫ్ నుంచి 120 మంది, ఆర్మీ నుంచి 24 మంది, సింగరేణి రెస్క్యూ టీం నుంచి 24 మంది, హైడ్రా నుంచి 24 మంది నిమగ్నమయ్యారు.

**టీబీఎంలో కుంగిపోయిన మొదటి అంతస్తు!**

ఆదివారం సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర రక్షణ సిబ్బందితో కూడిన ఓ బృందం సొరంగంలోకి వెళ్లింది. ఇందులో ఆర్మీకి సంబంధించిన ఐదుగురు, ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు చెందిన 15 మందితోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్, నిర్మాణ సంస్థ జయప్రకాశ్ అసోసియేట్స్‌కు చెందిన పది మంది లోకో రైలు వ్యాగన్లలో లోపలికి వెళ్లారు. టీబీఎంకు కొద్దిదూరం ఇవతల వ్యాగన్లలో వెళ్లలేని పరిస్థితి ఉండడంతో కన్వేయర్ బెల్టుపైకి ఎక్కి దాని ద్వారా ఆ యంత్రం సమీప ప్రాంతానికి వెళ్లారు. వెదురు కట్టెలు, వెదురు నిచ్చెనలు, ఇతర పరికరాల సాయంతో కఠిన పరిస్థితులను ఎదుర్కొని టీబీఎం యంత్రం సమీపానికి వెళ్లగలిగారు. కానీ అక్కడ భారీగా బురద ఉండటం, కార్మికులకు సంబంధించిన ఎలాంటి జాడ లభించకపోవడంతో అనేక రకాల ప్రయత్నాల తర్వాత వెనుదిరిగారు. టీబీఎం యంత్రం రెండు అంతస్తులుగా ఉంటుంది. పై ఫ్లోర్‌లో ఆపరేటర్, కింది ఫ్లోర్‌లో పరికరాలు, ఆయిల్ లాంటివి ఉంటాయి. టీబీఎం యంత్రం పై ఫ్లోర్ మొత్తం కిందికి కుంగిపోయినట్లు రెస్క్యూ టీంలోని సభ్యుడొకరు 'ఈనాడు'కు చెప్పారు. నీరు, బురదను తొలగిస్తే కానీ కార్మికుల జాడ తెలిసే అవకాశం లేదని ఆయన తెలిపారు.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- మొదటి పేజీ తరువాయి

సమీక్షించారు. భద్రతా కారణాల దృష్ట్యా అసెంబ్లీ ఆవరణలోకి సభ్యుల పీఏలు, ఇతర వ్యక్తిగత సిబ్బంది, సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. పాస్‌ల జారీని కూడా ఈసారి నియంత్రించినట్లు స్పీకర్ అధికారులకు చెప్పారు. సహకరించాలని సభ్యులకూ విజ్ఞప్తి చేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల నుంచి పెండింగ్‌లో ఉన్న సమాధానాలను నిర్దేశిత సమయంలోగా అందజేయాలని సీఎస్‌ను ఆదేశించారు.

సమావేశానంతరం అసెంబ్లీ సచివాలయం కోసం నిర్మిస్తున్న అదనపు భవన సముదాయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మీడియా పాయింట్, క్యాంటీన్‌లను సభాపతి అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు పరిశీలించారు. ఏర్పాట్లలో కొన్ని మార్పులను సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గవర్నర్ పర్యటన ఇలా**

అసెంబ్లీ ఆవరణలోకి గవర్నర్ ఉదయం 9.53 గంటలకు చేరుకుంటారు. గౌరవవందనం స్వీకరించి.. సభలోకి వస్తారు. ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం 11.15 గంటలకు తిరిగి వెళతారు.

**నిషేధాజ్ఞలు అమలు**

సమావేశాల సమయంలో కొన్ని నిషేధాలను అమలు చేస్తున్నట్లు అసెంబ్లీ ఆదివారం బులెటిన్ విడుదల చేసింది. దీని ప్రకారం..

సభ్యులు ఎవరూ పీఏలు, వ్యక్తిగత సిబ్బంది, సందర్శకులను అసెంబ్లీ ఆవరణలోకి తీసుకురాకూడదు.

సభ్యులు ఎవరూ సభాప్రాంగణంలో నినాదాలు చేయకూడదు.

ప్లకార్డులు ప్రదర్శించరాదు. కరపత్రాలు పంచరాదు.

అసెంబ్లీ ఆవరణలో ఎలాంటి ఊరేగింపులు, ప్రదర్శనలు, బైఠాయింపులకు అనుమతి లేదు.

# రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది

ఏపీలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం (మిర్చి) ఏడిపిస్తోందని, మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి కూడా రాక క్వింటాకు రూ.15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే... అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతోందని మండిపడ్డారు. "మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్టు కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతోంది. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే, ఆ లక్షన్నర కూడా రావడంలేదని రైతులు కంటతడి పెడుతున్నారు. కౌలు రైతుకు మరో రూ.50 వేలు అదనంగా నష్టం అంటూ అల్లాడుతున్నారు. రాష్ట్ర రైతులపై కేంద్రానికి నిజంగా ప్రేమే ఉంటే మిర్చి కనీస ధరను రూ.26 వేలుగా ప్రకటించాలి. లేకపోతే, మిర్చి రైతును ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి వెంటనే అమలు చేయాలి. కేంద్రం ఇచ్చే ధరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలి.

ఓవైపు మిర్చి రైతు విలవిల్లాడుతుంటే, మరోవైపు టమాటా రైతులకు తీరని కష్టాలు వచ్చిపడ్డాయి. గిట్టుబాటు ధర లేక, కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాక రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో టమాటా కిలో రూ.15 పలుకుతుంటే... రైతుకు కిలో మీద మూడ్నాలుగు రూపాయలు కూడా రావడంలేదు. వెంటనే టమాటా రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి. టమాటా ధరలు పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి" అంటూ షర్మిల డిమాండ్ చేశారు.

# టన్నెల్ లోపల కార్మికుల పరిస్థితి ఆశాజనకంగా లేదు

- మొదటి పేజీ తరువాయి

బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టన్నెల్ లోపల జరుగుతోన్న రెస్క్యూ ఆపరేషన్ తాజా పరిస్థితిని మీడియాకు వెల్లడించారు. టన్నెల్ లోపల ఘటన తీవ్రత చాలా ఎక్కువగా ఉందని.. 8 మంది కార్మికులు సజీవంగా ఉండే అవకాశం చాలా తక్కువ అని తెలిపారు. నీటి తీవ్రత ధాటికి టన్నెల్ బోరింగ్ మిషన్ కొట్టుకువచ్చిందని చెప్పారు. ప్రమాద స్థలం దగ్గరికి దాదాపు సహాయక బృందాలు చేరుకున్నాయని.. కార్మికుల ఆచూకీ లభ్యం కావడానికి మరో రెండు మూడు గంటల సమయం పడుతుందన్నారు. 100 మీటర్లలో దూరంలోనే సమస్య ఉందని.. నీరు, బురద ఎక్కువగా ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. రాత్రి కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని.. టన్నెల్‌లో 8 మంది కార్మికులను రక్షించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని అన్నారు. కాగా, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ పనుల్లో అపశృతి చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో టన్నెల్ రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర కుంగిపోయింది. శనివారం (ఫిబ్రవరి 22) ఉదయం సొరంగ మార్గం వద్ద సుమారు మూడు మీటర్ల మేర పై కప్పు కుంగింది. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో పది మంది కార్మికులు గాయపడ్డారు. బాధితులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. మరో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. వారికోసం ప్రభుత్వం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది.

## చంద్రబాబు కియా తెచ్చారు... లోకేశ్ టెస్లా తెస్తారు

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ టెస్లా భారత్ లో రంగప్రవేశం చేయడం దాదాపు ఖాయమైంది. భారత్ లో తన కార్యకలాపాల కోసం ఉద్యోగులను నియమించుకుంటుండడంతో... టెస్లా రాకపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే, భారత్ లో తన ప్లాంట్ ను టెస్లా ఎక్కడ ఏర్పాటు చేస్తుందన్నది ఇంకా తేలలేదు. దాదాపు పెద్ద రాష్ట్రాలన్నీ టెస్లాపై ఆశలు పెట్టుకున్నాయి. ఇటు, టెస్లాను ఏపీకి తీసుకురావాలని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా భావిస్తోంది. టెస్లాకు కావాల్సిన అన్ని అనుకూలతలు ఏపీలో ఉన్నాయని నేతలు చెబుతున్నారు.

ఈ క్రమంలో, ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆసక్తికర ట్వీట్ చేశారు. "చంద్రబాబు కియా తీసుకువచ్చారు... లోకేశ్ టెస్లా తెస్తారు. విజన్ ఉన్న వాళ్లు పాలకులుగా ఉంటే రాష్ట్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా ముందుకుపోతుంది. కియా మనది... టెస్లా కూడా మనదే" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## సాధారణ ఎమ్మెల్యేగా జగన్ గేట్-4 నుంచి నడుచుకుంటూ వెళతారా?

నేడు నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఈ సమావేశాలకు వైసీపీ అధినేత జగన్ తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా లేదనే విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు ఆయన ఒక సాధారణ ఎమ్మెల్యేగానే హాజరవుతున్నారు.

అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేవాళ్లందరూ ప్రొటోకాల్ ప్రకారం వారికి కేటాయించిన గేట్ల నుంచి లోపలకు రావాల్సి ఉంటుంది. గేట్ నెంబర్ 1 నుంచి గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ తదితరులు లోపలకు వస్తారు. గేట్ నెంబర్ 2 నుంచి మంత్రులు వస్తారు. గేట్ నెంబర్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నడుచుకుంటూ లోపలకు రావాల్సి ఉంటుంది.

జగన్ సాధారణ ఎమ్మెల్యే కావడంతో ఆయన గేట్ నెంబర్ 4 నుంచి నడుచుకుంటూ రావాల్సి ఉంటుంది. ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మరోవైపు, స్పీకర్ తనకు ఉన్న అధికారాన్ని ఉపయోగించి... గేట్ నెంబర్ 1 నుంచి వచ్చేందుకు జగన్ కు అనుమతిని ఇస్తారా? అనే దానిపై కూడా చర్చ జరుగుతోంది.

# యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు

- మొదటి పేజీ తరువాయి

యూరియాను కేంద్రం వెంటనే సరఫరా చేయాలి. తెలంగాణ భాజపా నేతలు ఈ విషయంలో విమర్శలు మాని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలి. పంటకాలం ప్రారంభం నుంచే యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం నిత్యం సమీక్షిస్తూ కొరత లేకుండా చర్యలు తీసుకుంటోంది" అని తుమ్మల వివరించారు.

**వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కాలేదు: ఎన్ఐహెచ్ఎస్ఏడీ**

తెలంగాణలోని వనపర్తి జిల్లా మదనాపూర్‌లో ఈ నెల 20న మరణించిన కోళ్లకు ఎవియన్ ఇన్‌ఫ్లూయెంజా (బర్డ్‌ఫ్లూ) నిర్ధారణ కాలేదని మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ ఎనిమల్ డిసీజెస్ (ఎన్ఐహెచ్ఎస్ఏడీ) సంస్థ ఆదివారం స్పష్టం చేసింది. గ్రామంలో మృతిచెందిన వాటిలోంచి ఐదు కోళ్ల నమూనాలను పరీక్షల కోసం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులు భోపాల్‌లోని ఎన్ఐహెచ్ఎస్ఏడీకు పంపించారు. అక్కడి ప్రయోగశాలలో పరిశీలించిన శాస్త్రవేత్తలు.. ఆ కోళ్లవి సాధారణ మరణాలేనంటూ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచిఘోష్‌కు నివేదిక పంపించారు.

## బానిస మనస్తత్వాలు...

మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వా లు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు.

మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు.

విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరిస్తుంటారని, తప్పుబడుతుంటారని... దేశాన్ని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తుంటారని మోదీ ధ్వజమెత్తారు. ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు.

మహా కుంభమేళా వంటి భారీ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేయడంలో ఆశ్చర్యమేమీ లేదని... ఐక్యతా చిహ్నంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ వివరించారు. మధ్యప్రదేశ్ లోని భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం

- మొదటి పేజీ తరువాయి

ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఒకే రోజు మూడు జిల్లాల్లో సీఎం రేవంత్ టూర్.. షెడ్యూల్ రిలీజ్

- మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ఒకే రోజు మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 24న సీఎం రేవంత్ నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించున్నారు. రేవంత్ టూర్ కు సంబంధించిన షెడ్యూల్ ను రిలీజ్ అయ్యింది.

**రేవంత్ షెడ్యూల్**

ఫిబ్రవరి 24న ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి నిజామాబాద్ కు బయల్దేరతారు. 11.45 నిమిషాలకు అక్కడ ల్యాండ్ అవుతారు. 11.50 గంటల నుంచి మధ్యాహ్నం1.30 గంటలకు బహిరంగ సభలో మాట్లాడతారు

ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాలకు మంచిర్యాలకు చేరుకుంటారు. 2.20 గంటల నుంచి 3.55 గంటల వరకు సభలో పాల్గొంటారు

ఫిబ్రవరి 24న సాయంత్రం 4.20 గంటలకు కరీంనగర్ కు చేరుకుంటారు . కరీంనగర్లోని బహిరంగ సభలో 4.25 గంటల నుంచి 5.50 గంటల వరకు మాట్లాడతారు

మళ్లీ హెలికాప్టర్ ద్వారా సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ హైదరాబాద్ బయల్దేరతారు.

# టీజీ సెట్ పరిక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 23, నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి మరియు 6, 7, 8, 9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

## మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ గా వుట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి.

● దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి .



ఫిబ్రవరి 24 (సీ కే న్యూస్) చేగుంట :సిద్దిపేటలోని శక్తి గార్డెన్ లో జరిగిన మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్) సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ పట్టభద్రుల ప్రచార సభలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన సమర్ధుడైన వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్) గారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో మూడు లక్షల రూపాయల ప్రమాద బీమా చేయిస్తానని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే లెక్చరర్ లకు కనీస వేతనం ఇచ్చే విధంగా కాలేజీ యజమాన్యాలతో మాట్లాడి ఇప్పిస్తానని తెలిపారు.పట్టభద్రులకు వారిదిగా ఉండి ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను ఒకే సంవత్సరంలో కల్పించి దేశంలోనే చరిత్ర సృష్టించేందని తెలిపారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఈ ప్రభుత్వం నెలకొల్పుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి కామన్ మెనూ డైటును ప్రారంభించి విద్యతో పాటు వారి ఆరోగ్యానికి ప్రభుత్వం చిత్తశుద్ధితోటి పనిచేస్తుందని రానున్న రోజుల్లో కూడా జాబ్ క్యాలెండర్ను పెట్టుకొని ఈ ప్రభుత్వం ఉద్యోగ కల్పన చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,సిద్దిపేట ఇన్చార్జి పూజలహరి కృష్ణ గారు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న మేధా శక్తిని, నైపుణ్యాలను వెలికి తీయాలి.

డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 23, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న మేధా శక్తిని, నైపుణ్యాలను వెలికి తీసి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ ప్రతిభావంతులను గుర్తించడానికి కృషి చేస్తున్నామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు.
ఆదివారం భద్రాచలంలోని ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. పరీక్షలు రాయడాని కి వచ్చే బాలికలకు సూచనలు ఇస్తూ ఎటువంటి భయాందోళనలు మనసులో పెట్టుకోకుండా మీలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రతిభను వెలికి తీసి నిర్భయంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి తర్వాత మీరు రాసే కాంపిటేటివ్ పరీక్షలు,జేఈఈ, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలు రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు.ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు రాయడాని కి వచ్చిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు కానీ ఇంజ్యులేటర్స్ గాని ఎవరు సహాయ సహకారాలు అందించవద్దని, పిల్లలు వారి ప్రతిభ ద్వారానే సొంతంగా పరీక్షలు రాసేలా చూడాలని, గ్రూప్స్ పరీక్షలు ఏ విధంగా పగడ్బందీగా నిర్వహిస్తారో ఆ విధంగా చాలా జాగ్రత్తగా నిర్వహించేటట్లు చూడాలని పరీక్షా కేంద్రం స్కాడ్ మరియు స్పెషలాఫీసర్ ఏ టి డి ఓ చంద్రమోహన్ కు ఆదేశించారు. అనంతరం పరీక్ష హాల్లో విద్యార్థినిలకు కల్పించిన వసతి సౌకర్యాల గురించి హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగు సమయం లో గురుకులం ఆర్సిఓ నాగార్జున రావు సందర్శించి ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి వెళ్లకూడదని, పరీక్ష హాలులో సెల్ ఫోన్లు గాని మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవి ఉండకూడదని, ఇంజ్యులేటర్లు ఎవరు పిల్లలకు సందేహాలు వస్తే వివరణ ఇవ్వకూడదని అన్నారు. వేరే పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి రాకుండా సంబంధిత స్కాడ్ చూడాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణం లో విద్యార్థినిలు పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థినిలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

ఐడీసీ చైర్మన్ మువ్వ



సి కెన్ న్యూస్ దమ్మపేట ప్రతినిధి ఫిబ్రవరి 23 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల ంలోని పలు గ్రామాల్లో ఆదివారం నరసరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు పర్యటించి పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు గుండె పట్వారి గూడెం గ్రామం ఎర్ర గుంపు గ్రామంలో టీఎం గుంపు గ్రామంలో వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు నాయుడుపేట ముద్దుల గూడెం ముష్టిబండ గ్రామాల్లోని వివాహ కార్యక్రమాల్లో ఐడీసీ చైర్మన్ మోవా విజయ్ బాబు పాల్గొన్నారు వీరి వెంట పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 23,శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించినారు.
ఈ నెల 25 నుండి శ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు
శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం మరియు ఆలయ పక్షోత్సవం తేది 25.02.2025 నుండి 27.02.2025 వరకు వైభవంగా నిర్వహించబడును. తేదీ 26.02.2025, సోమవారం ఉదయం అభిషేకం, తదనంతరం అష్టోత్తర పూజ, మహాన్యాస పారాయణం, సాయంత్రం 4 గం?లకు మూలమంత్ర హోమములు, విశ్వేశ్వరునికి ప్రీతిగా రుద్రహోమం, మృత్యుంజయ హోమం, 7 గం?లకు శ్రీ స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకువచ్చుట, రాత్రి 11.30 ని॥లకు శ్రీ స్వామివారి కళ్యాణం, రాత్రి 12.00 గం?లకు లింగోద్భవకాలంలో అభిషేకం నిర్వహించబడును. శ్రీ స్వామివారి కళ్యాణము మరియు లింగోద్భవకాలంలో అభిషేకములో పాల్గొనువారు ముందుగానే తగిన రుసుము చెల్లించి తమ పేరును నమోదు చేసుకోగలరు.

## ఆరూరు గ్రామం శివాలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన.

పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుఫిబ్రవరి 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో నూతనంగా శివాలయ విగ్రహ ప్రతిష్టాపన మరియు నవగ్రహాల ప్రతిష్టాపన, గణేశుని విగ్రహ ప్రతిష్టాపన, నూతన గజ స్థంభం ప్రతిష్టాపన, వేదమంత్రాల సమక్షంలోఘనంగా ప్రతిష్టాపించినారు,
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు. వారిని గ్రామ పెద్దలు సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరూరు గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అందరూ ఆర్థికంగా ఎదగాలని కోరుతూ గ్రామ ప్రజలకుశుభాకాంక్షలు తెలిపినారు,
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టేడి జనార్దన్ రెడ్డి జయమ్మ, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి,చిట్టేడి నరసింహారెడ్డి విజయ, తుమ్మల శ్రీనివాస్ జిల్లా నాయకులు, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామిరెడ్డి అంజలి, బిజెపి రాష్ట్ర నాయకులు అభితేజి రెడ్డి జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ సర్పంచి జినుకల దానయ్య, పలుసం సతీష్ గౌడ్ గరిసె రవి, గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, గుట్ట ధర్మకర్త బండి రవి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి, కసర బోయిన లింగయ్య, పిట్టల సుధాకర్, మర్రి, నాగరాజు, జిట్టా సురేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి,ఎలిమినేటి వెంకటేశం, ,ఆవులస్వామి సుధాకర్ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మైసొల్ల సురేష్ మరియు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని మొక్కులు తీర్చుకున్నారు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు,

## జేఈఈ మెయిన్స్ బి ఆర్కిటిక్ లో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని ప్రభంజనం.

96.70% సాధించిన శ్రీ భవ్య......!



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 23,జేఈఈ మెయిన్స్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయం పరంపర కొనసాగుతుంది. ఆదివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆర్కిటిక్ విభాగ ఫలితాలలో భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల విద్యార్థిని శ్రీ భవ్య 96.70% సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జేఈ మెయిన్స్ లో 92, 86% పర్సంటేజ్ లు సాధించి జిల్లాలోనే లిటిల్ విద్యాసంస్థలు అగ్రస్థానంలో నిలిచాయని ఆదివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆర్కిటిక్ విభాగం లోనూ లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని అత్యధిక పర్సంటేజ్ సాధించి భద్రాచలం కీర్తి ప్రతిష్టలను పెంచిందని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని ఆ ఫలితాలే నేడు విద్యార్థులు సాధిస్తున్న విజయాలని వారు స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లుగా పాఠశాల విద్య లోనైన కళాశాల విద్యలోనైనా దేశ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలోనైనా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలదే పైచేయని అన్నారు. 96.70% సాధించిన శ్రీ భవ్యాను ఈ విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులను కూడా కళాశాల ఆవరణలో అభినందించారు. మెయిన్స్ లో వచ్చిన ఫలితాల ఉత్సాహంతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు

## బాసం రాజును పరామర్శించిన పరంజ్యోతి





ఫిబ్రవరి 24 ( సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ పట్టణకేంద్రానికి చెందిన ఎలక్ట్రిషన్ బాసం రాజుశెట్టిని పరామర్శించిన పరంజ్యోతి
అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేగుంట గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ బాసం రాజశెట్టి ని మిత్రుడు ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి పరామర్శించారు. పరంజ్యోతి తో పాటు సొసైటీ డైరెక్టర్ రఘురాములు, సుధాకర్,రామలింగం,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అరూరు లో శివాలయంలో గుడిలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన.

ముఖ్య అతిధులు గా ఎమ్మెల్యే కుంభం.







సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుఫిబ్రవరి 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో నూతనంగా శివాలయ విగ్రహ ప్రతిష్టాపన మరియు నవగ్రహాల ప్రతిష్టాపన, గణేశుని విగ్రహ ప్రతిష్టాపన, నూతన గజ స్థంభం ప్రతిష్టాపన, వేదమంత్రాల సమక్షంలోఘనంగా ప్రతిష్టాపించినారు,
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు. వారిని గ్రామ పెద్దలు సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరూరు గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అందరూ ఆర్థికంగా ఎదగాలని కోరుతూ గ్రామ ప్రజలకుశుభాకాంక్షలు తెలిపినారు,
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టేడి జనార్దన్ రెడ్డి జయమ్మ, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి,చిట్టేడి నరసింహారెడ్డి విజయ, తుమ్మల శ్రీనివాస్ జిల్లా నాయకులు, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామిరెడ్డి అంజలి, పాశం సత్తిరెడ్డి బద్దం సంజీవరెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు అభితేజి రెడ్డి జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి కాసుల వెంకన్న, మాజీ సర్పంచి జినుకల దానయ్య, పలుసం సతీష్ గౌడ్ గరిసె రవి, గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, గుట్ట ధర్మకర్త బండి రవి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి, కసర బోయిన లింగయ్య, పిట్టల సుధాకర్, మర్రి, నాగరాజు, జిట్టా సురేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి,ఎలిమినేటి వెంకటేశం, ,ఆవులస్వామి సుధాకర్ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మైసొల్ల సురేష్ మరియు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని మొక్కులు తీర్చుకున్నారు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు,

# వైభవపేతంగా సోమలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం..

- హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి

**తల్లాడ, ఫిబ్రవరి 23 ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవం, ధ్వజస్తంభ వేడుక ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి సత్కరించారు. తొలుత ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలను గ్రామస్తులందరూ పండగ వాతావరణం జరుపుకున్నారు. ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న సమయంలో గ్రామస్తులు స్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఆడబిడ్డలు, బంధుమిత్రులు అందరూ హాజరు కావడం ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు గుర్రం శ్రీనివాసరావు, వడ్డే రామారావు, కటికి కిరణ్, ఏరువా గోపాలరావు, జిల్లా యువజన నాయకులు ఆడప అనిల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం..



**తల్లాడ, ఫిబ్రవరి 23 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** తల్లాడ పట్టణ కేంద్రంలోని కొత్తగూడెం రోడ్ లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హజరై ప్రారంభించి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, వడ్డే రామారావు, దగ్గుల నాగిరెడ్డి, కటికి కిరణ్ కుమార్, తాళ్ల జోసెఫ్, డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వారాల అజయ్, గుజ్జర్లపూడి చింటూ, రామ అప్పారావు, బండి బాలసౌరి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో చోరీ..

**50 వేలు నగదు, వెండి బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు..**

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు..**



**తల్లాడ, ఫిబ్రవరి 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన షేక్ నైమా ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చోరీ చేశారు. ఈనెల 19వ తేదీన ఇంట్లోనే బీరువాలో ఉన్న 50వేల నగదు, మరో 50 వేలు చేసే వెండి, బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు తెలిపారు. మేరకు ఆమె తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై కొండలరావుతో పాటు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పరిసరాలను, చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితుల నిఘా పెట్టారు. ఆమెకు భర్త లేకపోవడంతో చిన్న పిల్లలతో పాటు వృద్ధురాలైన అత్తతో కూలి పనులు చేస్తూ జీవితం గడుపుతోంది. ఈ నేపథ్యంలో పనులు చేసుకుంటూ దాసుకున్న 50 వేల నగదును బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లడంతో ఆమె లబోదిబోమంటూ బోరు మంటుంది. తనకు న్యాయం చేయాలని వేడుకుంటుంది.

## ఐఎన్టియుసి యూనియన్ కార్యదర్శిగా తలారి రాములు నియమకం.

**తల్లాడ, ఫిబ్రవరి 23 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ) :** మాజీమంత్రి రాజ్యసభ సభ్యులు ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు ఐ ఎన్ టి యు సి కార్యదర్శిగా తలారి రాములు ని నియమించి జీవోని ఆర్డర్ చేశారు. తలారి రాములు మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు ఐ ఎన్ టి యు సి కార్యదర్శిగా నియమించినందుకు మాజీ కార్మిక మంత్రి రాజ్యసభ సభ్యులు ఆలిండియా ఐఎన్టియుసి అధ్యక్షులు సంజీవరెడ్డికి. ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా నా యొక్క ఆప్తులు అన్ని విధాల వారి యొక్క అమూల్యమైన సమయాన్ని సూచనలు అనుభవాన్ని పంచుతూ నాకు మార్గదర్శకమైనటువంటి ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి డాక్టర్ నాగన్న గౌడ్ కి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ డి చంద్రశేఖర్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డికి. ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి కొత్త సీతారాములు కి పమ్మి వెంకటేశ్వర్లు కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపరచుకుంటూ. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ. కార్మికుల పట్ల అన్నివేళలా పని చేస్తానంటూ. అదేవిధంగా మిషన్ భగీరథ రాష్ట్ర ఐ ఎన్ టి సి అధ్యక్షుడిగాను. ఐ ఎన్ టి యు సి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు కార్యదర్శిగా నియమించినందు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కి మిషన్ భగీరథ శాఖ మంత్రి సీతక్కకి రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి స్థానిక ఎమ్మెల్యే రా%శీ%దాస్ నాయక్ కి నీటిపారుదల శాఖ మంచి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి ఎంపీ రఘురాం రెడ్డికి మాజీ ఎంపీ రేణుక చౌదరి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ కి. ధన్యవాదాలు తెలుపుకుంటూ. వీరి యొక్క సహకారంతో మిషన్ భగీరథ కార్మికులందరికీ కనీస వేతన చట్టం అమల్లోకి తీసుకురావడానికి తోడ్పడుతున్నటువంటి జన ప్రసాద్ కనీస వేతన చట్టమ్ చైర్మన్ సహకారం నుంచి మంచి జరుగుతుందని హామీ ఇస్తున్నట్లు. తలారి రాములు ( మిషన్ భగీరథ ఐ ఎన్ టి సి రాష్ట్ర అధ్యక్షులు) తెలంగాణ ఆంధ్ర ఐ ఎన్ టి సి కార్యదర్శి అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన చల్లా నాగులు..

**తల్లాడ, ఫిబ్రవరి, 23 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** సీనియర్ బిజెపి నాయకులు మాజీ మండల ప్రధాన కార్యదర్శి యద్దనపూడి శ్రీనివాస్ మనవడు శ్రీకాంత్, జోహానాల కుమారుడైన శ్రీ హన్షు అన్నప్రాసన్న వేడుక ఏనుకూరు మండల పరిధిలోని గార్లఒడ్డు నరసింహస్వామి ఆలయం నందు నిర్వహించారు. ఈ వేడుకకు తల్లాడ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చల్లా నాగులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు నాగేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

## నూతన వధువు హర్షితాను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్..



**తల్లాడ ఫిబ్రవరి 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన కోపెల మధు, లక్ష్మీ దంపతుల కుమార్తె హర్షిత వివాహం ఆదివారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై నూతన వధువుకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోపాలపేట నాయకులు కూచిపూడి రమేష్, తాళ్ల ఆగస్టిన్, మరియన్న, కోపేల మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

## చట్ట వ్యతిరేక పనులకు సహకరించొద్దు.



భద్రాద్రి మొబైల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 23,** ఇటీవల సమాజంలో సెల్ ఫోన్స్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున సెల్ ఫోన్ టెక్నీషియన్స్ ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సహకరించొద్దని భద్రాద్రి సెల్ ఫోన్ టెక్నీషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద భద్రాద్రి సెల్ ఫోన్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో సెల్ఫోన్ టెక్నీషియన్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశు రాం మాట్లాడుతూ... యూనియన్ లో ఉన్న సభ్యులందరూ సెకండ్ హ్యాండ్ ఫోన్స్ కొనేటప్పుడు అది నిజంగా కస్టమర్ ఫోనా.. లేక దొంగతనం చేసినదా అని నిర్ధారించుకోవాలని సూచించారు. తప్పని సరిగా ఫోన్ అమ్ముతున్న వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫోన్ లాక్ తీసే సమయంలో కూడా కస్టమర్ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అప్పుడు యూనియన్ ఏ విధమైన సహాయ సహకారాలు అందించబోదని, యూనియన్ నుంచి బహిష్కరించడం కూడా జరుగుతుందని తెలిపారు. తదనంతరం యూనియన్ సెక్రటరీ మహేష్, అసోసియేషన్ అసిస్టెంట్ సెక్రటరీ వంశీ మాట్లాడుతూ... యూనియన్ సభ్యులందరూ కలిసిమెలిసి ఉంటూ యూనియన్ ను బలోపేతం చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారాల ను పక్కదో పట్టించకుండా ప్రతి టెక్నీషియన్ అభివృద్ధి చెందాలని అన్నారు. యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా ఉండే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తదనంతరం అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం ను యూనియన్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కోశాధికారి లక్ష్మణ్, సహాయ ప్రధాన కార్యదర్శి జాకీర్, యూనియన్ సభ్యులు పండు, నవీన్, గణేష్, పృద్వి, సల్మాన్ ఖాన్, కాసిం, సాయి, ప్రకాష్, నాగ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



**ఫిబ్రవరి 23, (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రం లో గురుకుల ప్రవేశ పరీక్ష కై ఎస్టి గురుకుల క్రీడా పాఠశాల , ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు, విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటల నుంచి కేంద్రాలకు తరలివచ్చారు, వారికి ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పరిశీలించిన అనంతరం కేంద్రాలకు అనుమతించారు, పరీక్ష కేంద్రాల వద్ద చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు

## నేడు కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేయాలి.

**టిడబ్ల్యూజేఫ్ అధ్యక్ష, జిల్లా కార్యదర్శి సూరిబాబు, వెంకటేశ్వర్లు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 23,** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటన లో కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీమ్, చిన్న, మధ్య తరగతి పత్రికలకు గుర్తింపు, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల ను గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాల కు విజ్ఞప్తులు చేస్తున్నా పాలకులు పెడచెవిన పెడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2014 నుంచి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా దాటవేస్తూ వచ్చిందని తప్పుపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్య మంత్రి, అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని వాటిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈనెల నేడు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరుకావాలని టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, జిల్లా కార్యదర్శి లు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన జిల్లా.

- జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 23.** వలిగొండ దొనూరి ప్రతాప్ రెడ్డి గార్డెన్స్ లో వలిగొండ మండలం ఎదులగూడెం గ్రామం వాస్తవ్యులు కాటేపల్లి వెంకులు గౌడ్ గారి కుమారుని వివాహ వేడుక లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి , పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మండల్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పండరి , మాజీ ఎంపీటీసీ పల్సా రమేష్ , మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, కృష్ణ మమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 25న నిర్వహిస్తున్న సెమినార్ ను విజయవంతం చేయాలి.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య..



**యాచారం ఫిబ్రవరి 23 సి కే న్యూస్ ప్రతినిధి :** ఈనెల 25న రాగన్నగూడ ఏబీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న సెమినార్ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య కోరారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలను కార్మికుల కర్షకుల ను విస్మరించి కేవలం కార్పొరేట్ శక్తుల కోసం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ కర్వులో పెదలను ఆదు కుంటున్న ఉపాధి హామీ చట్టానికి 2లక్షల 50వేల కోట్ల బడ్జెట్ అవసరం వుంటే కేవలం 86 వేల కోట్లు ప్రవేశ పెట్టి తదనంతరం పూర్తిగా ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసే కుట్ర జరగుతుంది. కార్మికులను రైతులకు బడ్జెట్ లో పూర్తిగా అన్యాయం జరిగిన విషయం పై బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం. సిఐటియు . రైతు సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ కార్మికులు ,కార్మికులు రైతులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

## దాతృత్వం చాటుకున్న టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు..



**చౌటుప్పల్. ఫిబ్రవరి 23. సి కే న్యూస్** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ దేశగోని వెంకటేష్ గౌడ్ కు గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ 2003-2004 పూర్వ విద్యార్థులు చేయి చేయి కలిపి తమ మిత్రుని ఆదుకోవాలని తలచారు. మిత్రులంత కలిసి 55,000/- వేల రూపాయలను ఆదివారం తమ మిత్రుడు వెంకటేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి నగదును అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం టెన్త్ క్లాస్ 2003-2004 పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... దేశగోని వెంకటేష్ మాతోపాటు చదువుకున్న రోజుల్లో చాలా హుషారుగా చలాకిగా అందరితోటి ఉత్సాహంగా ఉండేవాడు. రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంఏ ఖదీర్, చిరంజీవి, లింగస్వామి,రవి,మహేందర్ రెడ్డి, సుధాకర్, రవి, నరేష్,రాజశేఖర్, శ్రీశైలం, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని ఎంఎల్ఎకు ఆహ్వానం



**యాచారం ఫిబ్రవరి 23 సి కే న్యూస్ ప్రతినిధి :** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మేన్ బిలకంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భాషలు ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ఆహ్వానపత్రాన్ని అందించారు. ఈసంధర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడు రోజులు గ్రామంలోని నందిశ్వరాలయం, సిద్ధేశ్వర అలయంలో , ఓంకారేశ్వర అలయంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నదాన కార్యక్రమం ఎర్పాటు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కాళ్ళజంగయ్య, మహెంధర్ రెడ్డి ,పాండు, మల్లేష్,పంది సుధాకర్, యంజాల అంజయ్య, వెంకటరమణ, సూకం మహెంధర్ తదితరులు పాల్గోన్నారు.

# పోషకాలున్న ఆరపదార్థాలను స్వీకరించాలి

● కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి




**చౌటుప్పల్.ఫిబ్రవరి 23. సి కే న్యూస్** ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్న ఆహారాన్ని స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని బచ్పన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బచ్పన్ పాఠశాలలో శనివారం కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులకు ఆధునిక, సాంప్రదాయ వంటకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో సర్వపిండి, సకినాలు, అరిసెలు, గారెలు, నువ్వుల లడ్డు,రాగి లడ్డు లు, తెలంగాణ వంటకాలు మొదలైవి తయారుచేసి ఆరగించడం వలన వాటిలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని విద్యార్థులకు ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యయులు హిమబిందు రెడ్డి లు మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. నేడు జంక్ ఫుడ్ తో పోషకాలు ఉన్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో ఈ సంప్రదాయక వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల చేత నిర్వహించినట్లు చెప్పారు. పండ్లు, కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు అన్ని రకాల ఆహార పదార్థాలు సొంతంగా తయారు చేసుకుని తినాలని, పిజ్జాలకు,బర్గర్ లకు, జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలని, హెల్తి ఫుడ్, అన్ హెల్తి ఫుడ్ ల కు ఉండే తేడాను ప్రదర్శన ద్వారా విద్యార్థులకు తెలిపి వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోత్తపల్లి గ్రామంలో ఘనంగా అంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..

హజరైన నాయకులు, క్యామ మల్లేశ్, మల్రెడ్డి అబిషేక్రెడ్డి..





**యాచారం ఫిబ్రవరి 23 సి కే న్యూస్ ప్రతినిధి :** మండల పరిధిలోని కోత్తపల్లి గ్రామంలో అంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గత మూడు రోజులు అలయం వద్ద గ్రామస్తులు యజ్ఞయాగాదులు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఎర్పాట్లు చేశారు. నిర్వాకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదివారం అంజనేయ స్వామి, దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత, ప్రసన్న అంజనేయ స్వామి, గణపతి దుర్గా, కాశి రామలింగేశ్వర స్వామి, జీవ ధ్వజ నవగ్రహా దేవత యాగ ప్రతిష్ట కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. గ్రామస్తులందరు పెద్దెతున వారి చుట్టబందువులతో హజరైనారు. ఈకార్యక్రమానికి ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్రెడ్డి, బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్ హజరై అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులను చల్లగా చూడాలని వేడుకోన్నారు. ఈకార్యక్రమంలో కట్టే కోమ్ముల వెంకట్రెడ్డి, ఎ. శ్రీనివాస్రెడ్డి, మధుసూధన్రెడ్డి, కట్టే కోమ్ముల నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, కుందారపు లోహిత్రెడ్డి, చిక్కుడు గుండాలు, తదితరులు పాల్గోన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుడ్యానికి ఎంతగానో దోహదం..

● బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంతకుమార్ రెడ్డి..
● నందినవర్తిలో వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
● క్రీకెట్ క్రీడలు ప్రారంభం..

**యాచారం ఫిబ్రవరి 23 సి కే న్యూస్** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుడ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్కుమార్రెడ్డి అన్నారు. అదివారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ డాక్టర్ వర్యావత్ రాజు నాయక్ తల్లి రూప్లిబాయి స్మారక క్రీకెట్ టోర్నమెంటు ఎన్పియల్ సీజన్ 4 (విఅర్ ఫౌండేషన్) అధ్యర్యంలో ఎర్పాటు చేశారు. ఈ టోర్నమెంటు ప్రారంబోత్సవానికి మంచిరెడ్డి ప్రశాంత్కుమారెడ్డి ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ టోర్నమెంటులో మొదటి బహుమతి 30 వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలు ఇవ్వడం ఎంతో సంతోషమని అన్నారు. విఅర్ ఫౌండేషన్ యువకుల్లో దాగిన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. గామిణా ప్రాంతాల్లో యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఉపయోగ పడుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. యువత చేడు అలవాట్లకు బానిసకాకుండా సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. మత్తు, గంజాయి , డ్రగ్స్ వంటి వాటికి యువత దూరంగా ఉండాలని కోరారు. కులమతాలకు అతీతంగా క్రీడల్లో అందరు సమిష్టిగా పాల్గోనాలన్నారు. క్రీడాకారులకు టిషర్ట్ లు అంద జేశారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేశ గౌడ్ . సహకారసంఘం చైర్మెన్ తొటిరెడ్డి రాజేంధ్రరెడ్డి, నాయకులు జెర్కోని రాజు, మహ్మద్ ఖాజు, కొండావురం శ్రీశైలం, వర్యా వక్త్ గణేశ్, సంపత్,వినోద్, కిషన్, సాయి తదితరులు పాల్గోన్నారు.





## బత్తుల శ్రీశైలం గౌడ్ కు ఘన సన్మానం



**చౌటుప్పల్. సి కే న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రం భవాని నగర్ కాలనీ ప్రజలు ఆదివారం చౌటుప్పల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సన్మానించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గా కాలనీ అభివృద్ధి పనులకు సహకరించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమోని గోవిందు, అన్నమోని పాండు, మామిడి రాములు, అన్నమోని సురేష్, అన్నమోని శివాజీ, మూగదాల రాకేష్,యాటా సంతోష్, వర్కాల రోహిత్, గడ్డం రఘుపతి, ఎండి గాఫర్,డాకోజి అజయ్, సాయి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సహాయం చేసిన జాంబవ దళిత వెల్ఫేర్ సొసైటీ సంఘం





**సి కే న్యూస్** గూడూరు మండల కేంద్రంలో జాంబవ దళిత వెల్ఫర్ సొసైటీ సంఘ వ్యవస్థాపకులు కత్తి స్వామి గారి అధ్యక్షతన గూడూరు ఎస్సీ కాలనీ నిరుపేద కుటుంబం వాసి మైదం ఎల్లయ్య గారి భార్య సూరమ్మ గారు అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అరకింట బియ్యం అందించిన జాంబము దళిత వెల్ఫర్ సొసైటీ సంఘ సభ్యులు కందికట్ల బిక్షపతి బోడ వెంకన్న కందిక కృష్ణ కందిక శంకర్ హెచ్ సునీల్ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్ బొడ్డు దర్గయ్య నమిలి రమేష్ చాగంటి రవి పొలేపాక యాకయ్య గోడిశాల ప్రభాకర్ సదిరం విష్ణు తదితరులు పాల్గొన్నారు

# రాజాను ఓడించండి: వైసీపీ నేతలకు జగన్ పిలుపు



వైసీపీ అధినేత జగన్.. ఆదివారం ఉదయం బెంగళూరు నుంచి తాడేపల్లికి చేరుకున్నారు. ఆ వెంటనే ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అనుకూల విధానాన్ని నాయకులకు వివరించారు. %--%మనం పోటీలో లేకపోయినా కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఓడించాలి%--% అని జగన్ పిలుపునిచ్చారు.తాడేపల్లిలో వైఎస్ఆర్‌పీ సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావుకి సపోర్ట్ చెయ్యాలని గుంటూరు జిల్లా వైసీపీ నాయకులకు జగన్ సూచించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, మాజీ మంత్రి విడదల రజినీ, మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కోన రఘుపతి తదితరులు హాజరయ్యారు.

%--%ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయడం లేదని సైలెంట్ గా ఉండొద్దు. కూటమి అభ్యర్థులను ఓడిం చేందుకు బలమైన అభ్యర్థులకు మద్దతుగా నిలవాలి. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీగా కేఎస్ లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. బలం లేకపోయినా ఆయన పీడీఎఫ్ తరపున పోటీ చేయడానికి మనం మద్దతు ఇవ్వడం వల్లే జరిగింది. లక్ష్మణరావు విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి. లక్ష్మణరావు గతంలో మనకు సహకరించారు. కూటమికి పోటీ ఇచ్చేది లక్ష్మణరావు అని చూడకుండా వైసీపీ అన్న భావనలో మీరు పని చేయాలి%--% అని జగన్ దిశానిర్దేశం చేశారు.

కాగా, మరో మూడు రోజుల్లో రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ ఈ నెల 27న జరగ నుంది. ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల నుంచి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేస్తున్నారు. ఆది నుంచి కూడా వైసీపీ పీడీఎఫ్‌కు మద్దతు ఇస్తోందన్న ప్రచారం ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు బయట పడలేదు. కానీ, తాజాగా జగన్.. సమావేశం పెట్టి మరీ పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరడం గమనార్హం. దీంతో పోటీ రసవత్తరంగా మారనుంది.

# మంత్రివర్గంలో చోటు కోసం.. విజయవాడ ఎమ్మెల్యే కుస్తీ.. !



చంద్రబాబు మంత్రివర్గ విస్తరణ వచ్చే ఉగాది నాటికి ఉంటుందన్న చర్చ సాగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు కూడా సాగుతున్నాయి. మంత్రి వర్గ విస్తరణలో జనసేన నాయకుడు.. నాగబాబు కు అవకాశం ఇస్తారని తెలిసిందే. అయితే.. ఆయనతోపాటు.. ఒకటి రెండు స్థానాలను కూడా మార్పు చేసే దిశగా చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఈ ప్రతిపాదనలు ఊపందుకున్నాయి. అయితే.. ప్రస్తుతం ఇతర సమస్యలు పెరిగిపోవడంతో కొంత మందగమనంలో సాగుతున్నాయి.కానీ.. మంత్రులను మార్చడం మాత్రం ఖాయమన్నది పార్టీ వర్గాల మధ్య జరుగుతున్న చర్చ. ఈ క్రమం లో నాగబాబుతోపాటు.. మరో ఇద్దరిని మంత్రివర్గంలోకి తీసుకుంటే.. ఆ ఇద్దరిలో తన పేరు ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు విజయవాడ కు చెందిన ఓ ఫైర్‌బ్రాండ్ ఎమ్మెల్యే. నిత్యం సీఎంవోలోనే ఆయన తిష్ఠ వేస్తున్నారట. అంతేకాదు.. తన వారిని పెట్టుకుని.. మంత్రివర్గం పై ఎప్పుడు ఎలాంటి సమాచారం బయటకు వచ్చినా.. వెంటనే తనకు తెచ్చేలా కూడా ఏర్పాట్లు చేసుకున్నట్టు తెలిసింది.

పార్టీ కోసం.. అనేక ఇబ్బందులు పడ్డానని.. కీలక సామాజిక వర్గంలో తనను ఎంపిక చేయడం ద్వారా పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందని.. ఇటీవల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వద్ద కూడా.. సదరు ఎమ్మెల్యే చెప్పినట్టు తెలిసింది. అంతేకాదు.. మీడియా మిత్రులను కూడా కాకాపడుతున్నారట. తనకు అనుకూలంగా కథనాలు రాయాలని.. కోరుతున్నట్టు మీడియాలోనూ చర్చ సాగుతోంది. గతంలో అసెంబ్లీలో కొడాలి నానిని వేలు పెట్టి హెచ్చరించిన.. ఈ ఎమ్మెల్యే.. పార్టీలోనూ ఫైర్‌బ్రాండ్‌గానే ఉన్నారు.అయితే.. ఈయనకు మంత్రివర్గంలో చోటు ఇస్తే.. చంద్రబాబు రోజూ మీడియా ముందుకు వచ్చి వివరణ లు ఇవ్వాల్సి ఉంటుందని.. ఇలాంటి వారికి ఇవ్వరాదని మరికొందరు చెబుతున్నారు. "ఇలాంటి వారికి ఎందుకు? " అని ఓ మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు.

# వేతనాలు 9.2శాతం పెరుగుతాయట..!




ప్రైవేట్ ఉద్యోగాల పరిస్థితి దారుణంగా తయారైంది. ఏ రంగాన్ని చూసినా జీతాలు పెరగడం లేదని నొచ్చుకునేవారే ఎక్కువయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి తయారైంది. ఇప్పుడంతా గ్లోబల్ ఎకానమీ కాబట్టి ఎక్కడ ఏం జరిగినా ఆ ప్రభావం ఇతర దేశాలపై కూడా పడుతోంది. పశ్చిమాసియాలో అనిశ్చితి, రష్యా-ఉక్రేయిన్ యుద్ధం కొనసాగుతూ ఉండటం, ట్రంప్ నిర్ణయాలు..ఇలా వివిధ అంశాలు మార్కెట్ ను ప్రభావితం చేస్తున్నాయి. ఆ ఎఫెక్ట్ ఉద్యోగుల వేతనాలపై పడుతోంది.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు, వృద్ధిరేటు తగ్గుతున్న నేపథ్యంలోనూ ఈ ఏడాది భారత్ లో వేతనాలు సగటున 9.2శాతం పెరగనున్నాయని అంతర్జాతీయ ప్రొఫెషనల్ సేవల సంస్థ ఏఆన్ పీఎల్ సీ అంచనా వేస్తోంది. 2023 వేతన పెంపు సగటు 9.3శాతంగా నమోదైందని తెలిపింది. దేశంలోనే 45 రంగాలకు చెందిన 1,400కు పైగా కంపెనీల నుంచి వివరించి సేకరించి రూపొందించిన నివేదిక ప్రకారం..

2022 నుంచీ వేతన ఇంక్రిమెంట్లలో తగ్గుదల ధోరణి కనిపిస్తోంది. ఆ సమయంలో 'గ్రేట్ రిజిగ్నేషన్' ప్రభావంతో వేతనాలు సగటున 10.6శాతం పెరిగాయి. 2024లో మొత్తం మీద సిబ్బంది వలసల రేటు 17.7శాతానికి పరిమితమైంది. 2023లోని 18.7శాతం, 2022లో నమోదైన 21.4శాతంతో పోలిస్తే ఇది తక్కువే.

అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలు, అమెరికా వాణిజ్య విధానాల ప్రభావం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, జనరేటివ్ ఏఐ ప్రగతిలో వేగవంతమైన మార్పులు తదితరాలు వేతన పెంపు తగ్గడానికి కారణంగా నిలుస్తున్నాయి. అయినా కూడా భారత ఆర్థిక వ్యవస్థ మూలాలు స్థిరంగా ఉండటంతో, వేతన పెంపు వృద్ధిలో తగ్గుదల ఎక్కువగా ఏమీ లేదు.ఇంజినీరింగ్ డిజైన్ సర్వీసెస్, వాహన తయారీ బడ్జెటింగ్ విభాగాల్లో 10.2శాతం వేతన పెంపు కనిపించనుంది. బ్యాంకింగేతర కంపెనీల్లో 10శాతం మేర వేతనాలు పెరగొచ్చు.ఏఐ ఆధారిత వినూత్నతను అందిపుచ్చుకుంటూ కంపెనీలు స్థిర వృద్ధిని కొనసాగించవచ్చని ఏఆన్ సంస్థ పేర్కొంది.

ఏదేమైనా భారత్ లో వేతనాలు పెరిగే అవకాశం ఉండటం ఉద్యోగులుకు పెద్ద ఊరటే. ఇప్పటికే తడిసి మోపెడవుతున్న ఖర్చులతో నానా కష్టాలు పడుతున్న ఉద్యోగులకు ఇది శుభవార్తే అని చెప్పవచ్చు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు లేకపోవడంతో లక్షలాది మంది ప్రైవేట్ రంగాన్ని ఆశ్రయిస్తుండటం..అక్కడ వేతనాలు తక్కువగానే ఉండటం యువతకు నిరాశే ఎదురవుతోంది. ఎన్నో అనిశ్చితి పరిస్థితుల మధ్య వేతనాల పెంపు నివేదికలు రావడం ఉద్యోగులకు సంతోషాన్ని ఇచ్చేదే.

# ర్యాంకులు.. మంత్రులు.. చంద్రబాబు చెప్పాక ఏమైందంటే..!



కొన్ని రోజుల కిందట సీఎం చంద్రబాబు తన మంత్రివర్గానికి ర్యాంకులు కేటాయించిన విషయం తెలిసిందే. ఫస్ట్ ర్యాంకు మైనారిటీ మంత్రి ఫరూక్‌కు ఇచ్చారు. రెండో ర్యాంకుజనసేన మంత్రి.. దుర్గేష్‌కు ఇచ్చా రు. తనకు నాలుగో ర్యాంకు ఇచ్చుకున్న చంద్రబాబు.. ఇతర మంత్రుల పనితీరు ఆధారంగా ర్యాంకులు కేటాయించారు. అదేసమయంలో ఫైళ్ల క్లియరెన్స్‌ను బట్టే ఈ ర్యాంకులు ఇచ్చినట్టు చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక నుంచైనా మంత్రులు యాక్టివ్ కావాలని కూడా చెప్పుకొచ్చారు.

కట్ చేస్తే.. ఇప్పుడు.. మంత్రులు ఏం చేస్తున్నారు? అనేది ప్రశ్న. చంద్రబాబు హెచ్చరించిన తర్వాత.. మంత్రవర్గంలోనూ ఒకరిద్దరికి క్లాస్ తీసుకున్నతర్వాత.. ప్రకటించిన ర్యాంకుల్లో చివరి నుంచి నాలుగు ఐదు స్థానాల్లో ఉన్న మంత్రులు.. మరింత పుంజుకోవాల్సి ఉంటుంది. కానీ, ఆ దిశగా ఇప్పటి వరకు ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. ఈ ర్యాంకులు ప్రకటించి 15 రోజులకు పైగానే అయినా.. మంత్రులు అప్పుడప్పుడు మాత్రమే తమ తమ పేషీలకు వస్తున్నారు.ఎక్కువగా జిల్లాల్లోనే తమ సమయాన్నికేటాయిస్తున్నారు. పోనీ.. ఇక్కడైనా.. కూటమి సర్కారు చేస్తున్న మంచిని ప్రచారం చేస్తున్నారా? అంటే.. అది లేదని అంటున్నారు. సొంత వ్యాపారాలు, వ్యవహారాలు.. టూర్లు పెట్టుకుని.. కాలహరణం చేస్తున్నారన్నది తాజాగా వినిపిస్తున్న మాట. దీంతో ర్యాంకులపై మంత్రులు లైట్ తీసుకున్నారన్న చర్చ సాగుతోంది. చంద్రబాబు ఇచ్చిన ర్యాంకులను చాలా మంది మంత్రులు పక్కన పెట్టారని.. ఇలా అయితే.. కష్టమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలావుంటే.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న ఫరూక్ కూడా.. తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. రెండో ప్లేస్‌లో ఉన్న దుర్గేష్.. పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నారన్నది వాస్తవం. ఇక, 8 వస్థానంలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈ ర్యాంకుల గురించి ఇప్పటి వరకు స్పందించలేదు. అంతేకాదు.. మంగళగిరిలో ఏర్పాటు చేసుకున్న డిప్యూటీ సీఎం కార్యాలయానికి కూడా ఆయన రాలేదు. మహిళా మంత్రులు కూడా ఇలానే ఉన్నారు. సో.. మొత్తానికి చంద్రబాబు ఇచ్చిన ర్యాంకుల ప్రభావం పెద్దగా ఫలించడంలేదని అంటున్నారు పార్టీ నాయకులు.

# జగన్ బ్లడ్‌లో భయం లేదు: బాబాయి సర్టిఫికెట్



వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సోమవారం(ఫిబ్రవరి 23) నుంచి జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశా లకు హాజరవుతున్న విషయం తెలిసిందే. అయితే.. జగన్ అసెంబ్లీకి వెళ్లే విషయంపై పలు మీడియా ఛానెళ్లలో కొన్ని కథనాలు వచ్చాయి. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హెచ్చరించిన కారణంగానే జగన్ అసెంబ్లీకి వెళ్తున్నారని.. లేకపోతే.. పులివెందులకు ఉప ఎన్నికవస్తుందని.. అందుకే ఆయన సభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. సోషల్ మీడియాలోనూ కథనాలు వచ్చాయి.

వీటిపై తాజాగా జగన్ బాబాయి, వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. %--%జగన్ ఎవరికో భయపడి సభకు వెళ్తారని కొందరు కథలు అల్లుతున్నారు. అవి నిజం కాదు. జగన్ బ్లడ్‌లో భయం అనేదే లేదు. ఉంటే.. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చే వారు కాదు%--% అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అయినా కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ముఖ్యంగా మిర్చి రైతులకు గిట్టుబాట ధర పలకడం లేదన్నారు.

దీనిపై జగన్ ఇప్పటికే గుంటూరులో పర్యటించి రైతులను ఓదార్చారని తెలిపారు. ఇక, సూపర్ సిక్స్ హామీలు.. కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయని వైవీ చెప్పారు. వీటన్నింటిపైనా సభలో ప్రశ్నించేందుకు జగన్ రెడీ అయ్యారని.. అందుకే సభకు వెళ్తున్నారని వైవీ సుబ్బారెడ్డి తేల్చి చెప్పారు. అయితే.. ఎన్ని రోజులు సభకు వెళ్తారు? కేవలం తొలి రోజు మాత్రమే వెళ్లి వస్తారా? అనే దానిపై మాత్రం %--%మీరే చూస్తారు కదా!%--% వైవీ నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.

**భద్రత ఏదీ?**

జగన్ కు జడ్‌ం భద్రత కల్పించాల్సి ఉందని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. కానీ, కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి.. జగన్‌కు ఇవ్వాల్సిన భద్రతను ఇవ్వడం లేదన్నారు. ఇటీవల గుంటూరు లో పర్యటించినప్పుడు కనీసం ఒక్క కానిస్టేబుల్‌ను కూడా పంపించలేదని వైవీ తెలిపారు. దీనిపై కేంద్రానికి తాము ఫిర్యాదు చేసినట్టు వివరించారు. కేంద్రం నుంచి సరైన సమాధానం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని కూడా జగన్ ప్రస్తావిస్తారని తెలిపారు. సమస్యల ప్రస్తావన కోసమే జగన్ సహా పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తున్నారని ఆయన వివరించారు.

# ట్రంప్ వ్యాఖ్యలు ఆందోళనకరమన్న జైశంకర్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎన్నికలపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.. భారత ఎన్నికల్లో అమెరికా నిధులు వెచ్చించారన్న ఆరోపణలతో ఆయన విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు తీవ్ర కలవరపాటుకు గురిచేశాయని, భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళన కలిగిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

**జైశంకర్ స్పందన ఇదీ**

జైశంకర్ మాట్లాడుతూ "ట్రంప్ వ్యాఖ్యలు మనకు ఆందోళన కలిగించే అంశమే. భారత ఎన్నికలు దేశీయ వ్యవహారం. ఎవరైనా ఏవైనా ఆరోపణలు చేస్తే, అవి ఆధారాలపై ఉండాలి. %ఖూూ×ణ% నిధుల అంశంపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం. అన్ని వివరాలను సేకరించిన తర్వాత దీనిపై మరింత స్పష్టత ఇస్తాం" అని తెలిపారు.

**ట్రంప్ ఆరోపణలు ఇవీ**

ట్రంప్ తన ఓట్రల్ ప్రచారంలో మాట్లాడుతూ భారత ఎన్నికల్లో అమెరికా ప్రభుత్వం నిధులను వినియోగించిందని ఆరోపించారు. ఈ నిధుల ద్వారా కొందరు అభ్యర్థులకు మద్దతు అందించినట్లు వ్యాఖ్యానించారు. కొందరినీ గెలిపించాలని ఈ భారీ నిధులు పంపారని ఆరోపించారు. అయితే ఆయన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదు.

**భారత ప్రభుత్వ వైఖరి**

భారత ప్రభుత్వం ఎప్పుడూ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. విదేశీ జోక్యాన్ని భారత ప్రజలు సహించరని, ఎలాంటి అవాస్తవ ఆరోపణలకూ ప్రాధాన్యత ఇవ్వబోమని స్పష్టం చేశారు.

**USAID వివరణ:**

USAID (యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ ) ద్వారా అభివృద్ధి సహాయ నిధులు అందిన మాట వాస్తవమే. అయితే వీటిని ప్రభుత్వ పరంగా అభివృద్ధి ప్రాజెక్టులకే వినియోగించబడతా యని అధికార వర్గాలు వెల్లడించాయి. భారత ఎన్నికల వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.

ట్రంప్ ఆరోపణలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమవుతున్నాయి. అయితే, భారత ప్రభుత్వం దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి, నిజాలను వెల్లడించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలిపింది. రాజకీయ ఆరోపణలు ఏవైనా నిజానిజాలు నిర్ధారణ తర్వాతే విశ్వసించాలనే అభిప్రాయాన్ని విదేశాంగ శాఖ వ్యక్తం చేసింది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఇండియానే ఊపేస్తున్న చావా...

ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు. శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది. ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు. ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసివాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు. దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహారాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్థిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది. లక్షల మంది సైన్యంతో మొఘలులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది. అఖండ భారతమంతటికీ విస్తరించింది. శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు కూడా వెన్ను చూపకుండా.. శంభాజీ మహారాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘలుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్. అయినప్పటికీ.. మొఘల్ సైన్యాలు నాసిక్ నుంచి చొరబడి తమ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కుట్ర పన్నాయి. ఔరంగజేబు సేనలు ఐదేళ్ల పాటు ఎన్ని దొంగ యుద్ధాలు చేసినా.. శంభాజీ నాయకత్వంలో మరాఠా యోధులు వాటన్నింటినిటి తిప్పికొట్టారు. తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ నుంచి నేర్చుకున్న గెరిల్లా వ్యూహాలతో.. మొగలాయిలకు చుక్కలు చూపించారు. 1689లో.. కొంకణ్ ప్రాంతంలోని సంగమేశ్వర్ దగ్గర ఓ గ్రామంలో.. శంభాజీ తన కమాండర్లతో రహస్యంగా సమావేశమయ్యారు. ఆయన బావమరిది అయిన గాణోజీ షిర్కి.. అత్యంత హేయమైన ద్రోహానికి ఒడిగట్టాడు. ఈ రహస్య సమావేశానికి సంబంధించిన సమాచారం.. కొన్నిరోజుల ముందుగానే.. మొఘలులకు అందించాడు. వారితో చేతులు కలిపి.. పథకం ప్రకారం శంభాజీపై పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో.. శంభాజీ మహారాజ్‌ని, అతని సలహాదారుడు కవికలశ్‌ని బందీలుగా పట్టుకున్నారు. ఇస్లాం మతం స్వీకరిస్తే.. ప్రాణాలతో వదిలేస్తానన్నాడు ఔరంగజేబు. ఎన్ని చిత్రహింసలు పెట్టినా.. హిందువుగానే జీవిస్తాను.. హిందువుగానే మరణిస్తానన్నాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. హిందూ ధర్మం అనంతంగా ప్రవహిస్తూనే ఉంటుందని.. తాము మరణించినా సత్యం, ధర్మం జయిస్తామని నినదించి.. అమరులయ్యారు. శంభాజీ మహారాజ్ పాలనలో.. మొఘల్ దళాలు మరాఠా సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశాయ్. కానీ.. బీజాపూర్, గోల్కొండ తప్ప.. ఇతర ప్రాంతాల్ని స్వాధీనం చేసుకోలేకపోయాయ్. మొఘల్ పాలకులు చివరి క్షణం దాకా.. దక్కన్‌ని స్వాధీనం చేసుకోలేకపోయారు. ఔరంగజేబు మరణం తర్వాత.. మొఘల్ సామ్రాజ్యం నిరంతరం క్షీణించింది. కానీ.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణం తర్వాత కూడా.. మరాఠా సామ్రాజ్యం కొనసాగిందంటే.. మరాఠా యోధుల బలమేంటో అర్థం చేసుకోవచ్చు.

మొత్తానికి.. ఛావా సినిమాతో.. శంభాజీ మహారాజ్ పరాక్రమం గురించి మళ్లీ చర్చ జరుగుతోంది. ఈ సినిమాపై.. అంతటా ప్రశంసల జల్లు కురుస్తోంది. హిందూ రాజ్య స్థాపనే లక్ష్యంగా.. తన పోరాటం సాగించిన ఛత్రపతి శివాజీ మహారాజ్.. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తే.. ఆయన వారసుడిగా.. దాదాపు తొమ్మిదేళ్ల పాటు అదే పోరాటాన్ని కొనసాగించి.. హిందూ ధర్మ రక్షణకు తన జీవితాన్ని అర్పించాడు. ఛత్రపతి శంభాజీ మహారాజ్. అందుకే.. ఛావా సినిమాకు ఇండియా ఇంతలా కనెక్ట్ అయింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ గొప్పతనాన్ని.. గుండెలకు హత్తుకుంటోంది.



## చలికాలంలో లవంగాలు చేసే మేలు అంతా ఇంతా కాదు ఈ వ్యాధులను ఇట్టే నయం చేస్తాయి..!

లవంగాలు మంచి సువాసనను ఇవ్వడమే కాకుండా.. లవంగాలకు వైద్య విలువలు కూడా ఉన్నాయి. లవంగ నూనెను పంటి నొప్పికి మందుగా ఉపయోగిస్తారు. బాగా నలిపిన లవంగ ఆకులు పంటి నొప్పి నుంచి ఉపశమనాన్ని ఇస్తాయి. ఎసిడిటీ, అజీర్ణానికి లవంగ నూనె ఎంతగానో ఉపయోగపడుతుంది. రుచి, కారం కోసం కూరలలో ఎక్కువగా వాడుతుంటారు. వంటకు మాత్రమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. లవంగాల వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం

**లవంగాల వల్ల ప్రయోజనాలు:**

కఫం, పిత్త రోగాల బారిన పడితే ప్రతి రోజూ లవంగాలను తింటే ఈ జబ్బులు మాయమౌవుతాయి.

ఎక్కువగా దప్పిక వేసినప్పుడు లవంగ పలుకులు తింటే దప్పిక తీరి ఉపశమనం కలుగుతుంది.


జీర్ణశక్తి తగ్గినట్లనిపిస్తే రెండు లవంగాలు తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

నిత్యం లవంగాలను తినాలనుకునే వారు కేవలం ఐదు లవంగాలను మాత్రమే తినాలి. అంతకు మంచి వాడితే వేడి చేస్తోంది.

లవంగాలు తెల్ల రక్త కణాలను పెంపొందిస్తాయి. అలాగే జీవిత కాలాన్ని పెంపొందించే గుణాలు ఇందులో ఉన్నాయి

ఎలాంటి చర్మవ్యాధినైనా లవంగాలు ఇట్టే మాయం చేస్తాయి. దీనిని చందనంతో పాటు రుబ్బుకుని లేపనంలా చర్మానికి పూస్తే చర్మ వ్యాధులు దూరం అవుతాయి.

# ఆఫీసులో పని ఒత్తిడిని ఇలా జయించండి.. ఇలాంటి చిట్కాలతో రిలాక్స్ అవ్వొచ్చు..!




మహిళలు ఉదయం ఇంట్లో పనులు చేసుకొని ఆఫీస్ కు వెళుతుంటారు. ఆఫీస్ లో రోజూ ఏడెనిమిది గంటలు పని చేస్తారు. పని ఒత్తిడితో సాయంత్రం ఇంటికి రాగానే అలసటతో పిల్లలపై భర్తపై చిరాకు పడుతుంటారు. ఆఫీసులో చేసే పని కాస్త రిలాక్స్ ఉంటే సాయంత్రం ఇంటికి రాగానే హుషారుగా కనిపించవచ్చు. కాబట్టి మహిళలు ఆరోగ్యం మీద దృష్టి సారించాలి. కష్టపడి వ్యాయామం చేయకపోయినా సింపుల్గా ఉండే చిట్కాలను ప్రయత్నిస్తే చాలు.

రోజూ అరగంట నడవాలి. అలాగే సెకండ్ ఫ్లోర్, థర్డ్ ఫ్లోర్ లకు లిఫ్ట్ ఎక్కే బదులు కాలి నడకన మెట్లు ఎక్కడం ద్వారా శరీరానికి వ్యాయామం అందుతుంది.

మహిళల్లో గుండె వేగం నిమిషానికి 7580 ఉండాలి. కనుక యోగా చేయాలి. డంబెల్స్ తో కూడా వ్యాయామం చేయాలి. ఈ తరహా వ్యాయామాలు చేస్తే గుండెకు అందాల్సిన రక్తం సరఫరా అయి ఆరోగ్యంగా ఉంటారు.

ఉదయంపూట టిఫిన్ నిర్లక్ష్యం చేయకూ డదు. అలానే ఆఫీస్ టైమింగ్స్ టీ, కాఫీ, గ్రీన్ టీ వంటివి సేవించాలి. తగినంత మంచినీళ్లు తాగుతూ ఉండాలి. రోజూ తీసుకొనే ఆహారంలో తాజా పండ్లు, డ్రై ఫ్రూట్స్ చేర్చుకోవాలి. తినటానికి టైం లేకపోతే ఆఫీస్ కు తీసుకెళ్లి తినొచ్చు.

కంప్యూటర్ ముందు కూర్చొని ఉద్యోగం చేసే మహిళల్లో ఎక్కువగా చేతివేళ్ల నొప్పితో బాధపడతారు. అలాంటి సమస్య ఉన్నవారు జుట్టుకు ఉన్న రబ్బరుబ్యాండ్ తీసుకోవాలి. కుడి, ఎడమ చేతివేళ్లను దగ్గరకు చేర్చి బ్యాండ్ వేయాలి. బ్యాండ్ ను సాగదీస్తూ వేళ్లను దూరంగా దగ్గరకు జరపాలి. ఇలా 10-15 నిమిషాలపాటు చేయాలి.

కూర్చొని వర్క్ చేసే మహిళలకు ఎక్కు వగా వెన్ను నొప్పులు వచ్చే అవకాశం ఉంటుంది. కుర్చీలో కూర్చున్నా లేదా నిల బడినా నిటారుగా ఉండాలి. కంప్యూటర్ స్క్రీన్ కంటికి సమాంతరంగా ఉండేలా చూసుకోవాలి. ఇలా చేస్తే మెడ, వెన్ను నొప్పులు రావు.

అపుడప్పుడు కాస్త విరామం తీస్కోవాలి. విరామం తీస్కొని చేసే పనిలో నాణ్యత ఉంటుంది. అతిగా పనిలో నిమగ్నం అవ్వ డంవల్ల ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

వర్క్ చేసే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోండి. తద్వారా విసుగులేకుండా ఉంటుంది.

# పిల్లల్లో ఊబకాయం.. షుగర్, గుండెజబ్బులకు కారణం ఇదే..!

ప్రపంచంలో అత్యధికంగా ఊబకాయంతో బాధపడుతున్న పిల్లలు కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని ఓ అధ్యయనంలో తేలింది. దేశంలో దాదాపు కోటి 50 లక్షల మంది చిన్నారులు ఉండాల్సిన బరువుకంటే ఎక్కువగా ఉన్నారని ఆ అధ్యయనం పేర్కొంది.

ఇటీవల జరిగిన మరో అధ్యయనంలో ఊబకాయాన్ని కలిగి ఉన్న తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలు 80% మంది ఊబకాయాన్ని కలిగి ఉండగా, సాధారణ బరువును కలిగి ఉన్న తల్లిదండ్రుల పిల్లల్లో 10% ఊబకాయాన్ని కలిగి ఉన్నారు. ఊబకాయం వలన పలురకాల గుండెజబ్బులు, మధుమేహం ఇంకా శ్వాసకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఈ స్థూలకాయం జన్యుపరంగా సంభవించినప్పటికీ సమతుల పోషకాహారం తీసుకుంటూ రోజూ వ్యాయామం చేయడం ద్వారా దానిని నియంత్రించ వచ్చని నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి కూడా ఇందుకు కారణమవుతోంది. అందుకే పిల్లలను సాయంత్రం పూట బయటి వాతావరణంలో ఆడుకునేలా చేయాలి. దీనివల్ల ఈ ఊబకాయ సమస్య నుంచి బయటపడొచ్చు.



# టబుని ఎవ్వరూ పిలవడం లేదా? రావడం లేదా?



వెటరన్ నటి టబు దాదాపు 17 ఏళ్ల తర్వాత 'అలవైకుంఠపురములో'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. కంబ్యాక్ మూవీ మంచి విజయాన్ని అందించింది. సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి ప్రశంలందుకుంది. ఈ సినిమా తర్వాత టబు మళ్లీ యధావిధిగా తెలుగు సినిమాల్లో కంటున్యూ అవుతారాని అంతా అనుకున్నారు? కానీ ఆమె %-%అలవైకుంఠపురం%-% తర్వాత ఇంతవరకూ మరో తెలుగు సినిమా చేయలేదు.హిందీలోనే ఎక్కువగా సినిమాలు చేస్తుంది. అక్కడే నటిగా కొనసాగుతుంది. %-%అలవైకుంఠపురములో%-% రిలీజ్ అయి నాలుగేళ్లు అయింది. మరి టబు తెలుగు సినిమాలు ఎందుకు చేయనట్లు? అవకాశాలు రాక చేయలేదా? వచ్చినా వద్దనుకుంటున్నారా? అన్నది తెలియాల్సిన విషయం. బాలీవుడ్ లో మాత్రం వయసుతో సంబంధం లేకుండా బోల్డ్ పాత్రలు కూడా పోషిస్తుంది.స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రలతో పాటు బోల్డ్ అటెంప్ట్ లు విడిచి పెట్టకుండా చేస్తుంది. ఆరకంగా టబు కొన్ని విమర్శలు కూడా ఎదుర్కుంది. 53 ఏళ్ల వయసులోనే బోల్డ్ పాత్రలు అవసరమా? అని విమర్శలు సైతం ఎదుర్కుంది. కానీ వాటిని పట్టించుకోకుండా అమ్మడు ముందుకు సాగుతుంది. గత ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అందులో ఓ సినిమా క్రూ మంచి విజయం సాధించింది.ప్రస్తుతం - భూత్ బంగ్లా - అనే హిందీ సినిమాలో నటిస్తోంది. కమిట్ అయిన చిత్రాల్లో ఇదొక్కటే కని పిస్తుంది. కొత్త సినిమాలేవి లైనప్ లో లేవు. మరి ఈ ఏడాదైనా తెలుగు సినిమాలేవైనా చేస్తుందా? అన్నది చూడాలి. ఒకవేళ వచ్చిన తెలుగు అవకాశాలు తిరస్కరించిందా? అన్నది కూడా తెలియాలి.

## కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్ గ్లో-అప్: విజువల్ స్టైల్ అటెయిర్



## సన్నీ లియోన్ ట్రెండింగ్ క్లిక్‌ల అందం



# కింగ్ డమ్ భాగ్యంకి బంపరాఫరే..!



టాలీవుడ్ లో హీరోయిన్స్ కొరత ఏంటన్నది అందరికీ తెలిసిందే. ఒకటి రెండు హిట్లు పడితే చాలు వరుస ఛాన్సులు వస్తాయి. ఐతే ఒక్క ఫ్లాప్ పడితే మాత్రం మళ్లీ ఛాన్స్ లు రావాలంటే చాలా కష్టం. ఐతే ఇప్పుడు ఆ సీన్ మారింది. ఫ్లాపులు వచ్చినా కూడా కొందరికి అవకాశాలు వస్తున్నాయి. ఆ లిస్ట్ లో మొదటి వరుసలో ఉంది ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో సినిమా చేసి ఆ క్రేజ్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది అమ్మడు. మాస్ మహరాజ్ రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన మిస్టర్ బచ్చన్ తో పరిచయమైంది భాగ్య శ్రీ. ఆ సినిమా రిజల్ట్ తేడా కొట్టినా అమ్మడికి తెలుగు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు. స్టార్ హీరోయిన్ మెటీరియల్ అనిపించిన భాగ్య శ్రీ నెక్స్ట్ రాబోయే సినిమాలతో అదరగొట్టబోతుంది. ప్రస్తుతం అమ్మడు విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమాలో నటిస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజ్ కాగా దానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ కూడా చాలా కసితో ఈ సినిమా చేసినట్టు అర్ధమవుతుంది. అలాంటి సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. కింగ్ డమ్ ఛాన్స్ అమ్మడికి నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు.గౌతం తిన్ననూరి సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు వెయిట్ ఎక్కువ ఉంటుంది. మళ్లీ రావా సినిమా లవ్ స్టోరీ అందులో ఆకాంక్ష సింగ్ కి మంచి రోల్ ఇచ్చాడు. జెర్సీలో కూడా అంతే.. ఇప్పుడు కింగ్ డమ్ విజయ్ దేవరకొండ కథ అయినా అందులో తప్పకుండా భాగ్య శ్రీకి మంచి ప్రాముఖ్యత ఉన్న రోల్ ఉంటుందని అంటున్నారు. పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్స్ అంటే కేవలం సాంగ్స్ కోసమే అన్నట్టు కాకుండా కథలో భాగం అయ్యేలా ఉండాల్సి ఉంటుంది.కింగ్ డమ్ లో భాగ్య శ్రీ రోల్ ఎలా ఉంటుంది. ఈ సినిమా ఆమె కెరీర్ కు ఎలా హెల్ప్ అవుతుంది అన్నది చూడాలి. ఇక ఈ సినిమాతో పాటుగా దుల్కర్ సల్మాన్ కాంతతో పాటుగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలు అన్నీ వర్క్ అవుట్ అయితే మాత్రం భాగ్య శ్రీ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.